కంటిముందు అభివృద్ధి.. ఇంటిముందుకు అభ్యర్థి

వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

'గడపగడపకు వనమా'లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 23 : పిలిస్తే వెంటనే వచ్చి సమస్యలను పరిష్కరించే లోకల్ లీడర్ వనమా వెంకటేశ్వరరావు అని, అలాంటి నాయకుడిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా గెలుపును కాంక్షిస్తూ మున్సిపల్ కౌన్సిలర్లు చేపట్టిన 'గడప గడపకు వనమా' గురువారం వివిధ వార్డుల్లో కొనసాగింది. పట్టణంలోని యోగా సెంటర్లు, వెజిటేబుల్, నాన్‌వెజ్ మార్కెట్, వివిధ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా మన ఇంటి మనిషి అని, ఎప్పుడు ఏ సమస్య ఉందని చెప్పిన క్షణాల్లో వచ్చి పరిష్కరించే నాయకుడని అన్నారు. కల్మషంలేని వ్యక్తిని భారీ మెజార్టీతో గెలిపించి కొత్తగూడెం సీటును సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, సాహేరాబేగం, అప్జలున్నీషా బేగం, కూరపాటి విజయలక్ష్మి, మోరె రూప, వనచర్ల విమల, అజ్మీరా సుజాత, గుమ్మడెల్లి కళ్యాణి, మాదా సత్యవతి, మాచర్ల రాజకుమారి, కౌడగాని పరమేశ్, వేముల ప్రసాద్, బండి నర్సింహారావు, పల్లపు లక్ష్మణ్, అంబుల వేణుగోపాల్, యరమల శ్రీనివాసరెడ్డి, పాలోజు సత్యనారాయణచారి, బోయిన విజయ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ యూసుఫ్, సుందర్‌రాజు, పిడుగు శ్రీను, కూరపాటి సుధాకర్, కోసున వాసు, అజ్మీరా పూర్ణ, ఎం.ఎ.రజాక్, గుమ్మడెల్లి దుర్గ, పిల్లి కుమార్, మాదా శ్రీరాములు, మాచర్ల శ్రీనివాస్, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కౌన్సిలర్లు సత్యభామ, సాహేరాబేగం

రామవరంలో సింగరేణి కార్మికుడిని ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ రూప

పాల్వంచలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ప్రచారంలో మాట్లాడుతున్న వనమా అలేఖ్య

లక్ష్మీదేవిపల్లిలో కిలారు నాగేశ్వరరావు ప్రచారం

ప్రచారం చేస్తున్న ఎంపీపీ, నాయకులు

పాల్వంచ పట్టణంలో..

పాల్వంచ, నవంబర్ 23 : పట్టణంలోని నవభారత్, గాంధీనగర్ ఏరియాల్లో బీఆర్ఎస్ నాయకులు బ్యాండ్‌మేళంతో వీధులన్నీ తిరుగుతూ కారు గుర్తుపై మీ ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నవభారత్ ఆనంద్, భూక్యా చందూనాయక్, భూక్యా వీరన్న, గుగులోత్ రాంబాబు, కమలాకర్, దాబా అశోక్, దినేష్, సాధు శంకర్, పెద్ద సత్యం, జెట్టి పాల్గొన్నారు. గాంధీనగరం, ఒడ్డుగూడెం వార్డుల్లో ముస్లిం మైనార్టీ ఐదో వార్డు అధ్యక్షుడు మస్తాన్ ఖురేషి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంపత్, సమీర్, నవీన్, జమాల్ పాల్గొన్నారు.

పాల్వంచ మండలంలో..

పాల్వంచ రూరల్, నవంబర్ 23 : మండలంలోని గ్రామాల్లో సర్పంచులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. రైతుబంధు సమితి మండల కన్వీనర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కిలారు నాగేశ్వరావు, లక్ష్మీదేవిపల్లి ఉప సర్పంచ్ రాజశేఖర్ లక్ష్మీదేవిపల్లి(ఎస్) అంబేద్కర్‌నగర్, కేశవాపురం తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మడి సరస్వతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్మూర్తి తోగ్గూడెంలో జరిగిన ప్రచారంలో పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య పాండురంగాపురం, పాండురంగాపురంతండాలో, జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు ఉల్వనూరు, కొత్తూరు, బంజరలో ప్రచారం నిర్వహించారు.

కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

వనమా అలేఖ్య

చుంచుపల్లి, నవంబర్ 23 : రాష్ట్ర భవిష్యత్తు, తలరాతను మార్చేది ఓటు అని, కారు గుర్తుపై ఓట్లు వేసి మా తాత వనమా వెంకటేశ్వరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ వనమా అలేఖ్య కోరారు. పెనగడప గ్రామంలో వనమా వెంకటేశ్వరరావు మనుమరాళ్లు డాక్టర్ అలేఖ్య, వనమా శ్రీహర్షిణి, వనమా మనీషా విస్తృతంగా ప్రచారం చేశారు. బత్తుల మధుచంద్, హమీద్, నాగమణి, మంజుల, ముగితే కరుణాకర్,కట్టా సంతోష్, అచ్చా నరేందర్, మాలోత్ లక్ష్మణ్, తేపర్ల దుర్గారావు, అహ్మద్, నవీన్, శ్రీను పాల్గొన్నారు.

ఎన్‌కే నగర్‌లో ఇంటింటి ప్రచారం

చుంచుపల్లి, నవంబర్ 23 : మండలంలోని ఎన్‌కేనగర్ బదావత్‌తండా పంచాయతీలో వనమా వెంకటేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎంపీపీ బదావత్ శాంతి ఇంటింటి ప్రచారం చేశారు. ఓటర్లకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.

వీకే7లో విస్తృత ప్రచారం

రామవరం, నవంబర్ 23 : వనమాను గెలిపించాలని కోరుతూ టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు. కార్మికులు, ఉద్యోగులను కలుసుకొని కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గోపు కుమారస్వామి, వల్లాల శంకర్, చిలక రాజయ్య, ఎస్‌కే గౌస్, సత్తార్‌పాషా, శంకర్‌బాబు, కోటేశ్వరరావు, డేవీడ్, రఫీ, కవిరాజ్, రెహమాన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రుద్రంపూర్ సంతలో...

రామవరం, నవంబర్ 23 : కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ వారాంతపు సంతలో టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. చుంచుపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఉమర్, ఎండీ రజాక్‌ల ఆధ్వర్యంలో కూరగాయల వ్యాపారులు, స్థానిక ప్రజలను కలిసి కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బుచ్చయ్య, అజీజ్‌ఖాన్, నిమ్మల సాగర్, మామిడి రాజేశ్వరరావు, యూసుఫ్, నాగమణి, కవిరాజు, గట్టయ్య పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో మైనార్టీ నాయకులు

ప్రచారం చేస్తున్న ఎండీ రజాక్

ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆదరించండి.. మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తాం

బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

ప్రచారంలో మాట్లాడుతున్న వనమా వెంకటేశ్వరరావు

పార్టీలో చేరిన వారితో వనమా, ఎడవల్లి

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 23 : సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్‌లోని మెయిన్ వర్క్‌షాప్‌ను సింగరేణి యాజమాన్యం మూసివేయాలని చూస్తే అప్పటి యాజమాన్యంతో చర్చించి 1938 నాటి చరిత్ర కలిగిన వర్క్‌షాప్‌ను కాపాడడం జరిగిందని బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. టీబీజీకేఎస్ కార్పొరేట్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి అధ్యక్షతన మెయిన్ వర్క్‌షాప్ కార్మికులతో గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో వనమా మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ టీబీజీకేఎస్ నాయకులు జేబీ మోహన్, మల్లెంపెల్లి ప్రభాకర్, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, పిట్ సెక్రటరీ రహీం, సెంట్రల్ స్టోర్స్ పిట్ సెక్రటరీ విష్ణుమూర్తి, రాజేశ్వరరావు, రబ్బాని పాషా, మోరె రమేశ్‌కుమార్, వలస కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన దంతెలబోర సర్పంచ్

పాల్వంచ, నవంబర్ 23 : పాల్వంచ మండలంలోని దంతెలబోర ఎస్సీకాలనీ సర్పంచ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దల రమేశ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శెట్టిపల్లి వెంకటేశ్ వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు ఎడవల్లి కృష్ణ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేశ్, ఎడవల్లి నవీన్‌కుమార్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616